# ప్రజాజ్యోతి ఆదిలాబాద్

మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్

శనివారం | 17 | మే | 2025 | పేజీలు: 6




## నకిలీ దస్తావేజులు పత్రాలు సృష్టించి

# ప్రభుత్వ భూమి కబ్జాకు యత్నం

### స్పందించిన అధికారులు
### ప్రభుత్వ భూమి లో ఉన్న కట్ట డాల తొలగింపు
### స్వాధీనం చేసుకున్న అధికారులు



**ఆదిలాబాద్ బ్యూరో మే 16, (ప్రజా జ్యోతి)** రోజురోజుకు పెరిగిపోతున్న భూముల ధరలను దృష్టిలో పెట్టుకొని భూ కబ్జా కోరులు అధికమవుతున్నారు. అది లా బాద్ జిల్లా కేంద్ర సమీపంలో ఇప్పుడిప్పుడే పెరుగుతున్న భూముల ధరలను దృష్టిలో పెట్టుకొని అక్రమార్కులు పెద్ద ఎత్తున భూములను ఆక్రమిం చుకుంటున్నారు. ప్రభుత్వ భూములకు ఎసరు పెడుతు న్నారు. అందుకు అధికారుల కు ముడుపులు అప్పజెప్పి ప ర్సెంటేజీలు ఇచ్చి ప్రభుత్వ భూములను ఆక్రమించుకుం టున్నారు. నకిలీ పత్రాలు సృ ష్టించి రిజిస్ట్రేషన్లు చేయించు కుని భూముల కబ్జాకు ఎగబ డుతున్నారు. ప్రభుత్వ స్థలాల తో పాటు, ప్రైవేటు స్థలాలను కూడా ఆక్రమించుకోవడానికి ఆక్రమార్కులు వెనుకాడడం లేదు. అదిలాబాద్ జిల్లా కేంద్ర సమీపంలో ఉన్న 72 సర్వే నం బర్ లో ఉన్న ప్రభుత్వ భూమి ని ఓ భూస్వామి, అక్రమార్కు డు ఆక్రమించుకోవడానికి ప్ర యత్నించి కటకటాల పాల య్యాడు. రిజిస్ట్రేషన్, మున్సి పల్ అధికారులను మశ్చిక చే సుకుని, వారి సహాయ సహకా రాలు తీసుకొని, పెద్ద ఎత్తున ముడుపులు అప్పజెప్పి నకిలీ పత్రాలు సృష్టించి రిజిస్ట్రేషన్లు సైతం చేయించుకొని ఆ భూమి ని ఆక్రమించుకోవడానికి ఓ ఆ క్రమార్కుడు యత్నించాడు. ఈ విషయం జిల్లా కలెక్టర్ దృష్టికి రావడంతో వెంటనే ఆ భూమి పై విచారణ జరిపించి ఆ భూ మిలో వెలిసిన అక్రమ

..మిగతా 2లో

# మేమున్నామని గుర్తించండి

### గుర్తింపు కోసం నియోజకవర్గంలో నాయకులు, కార్యకర్తల ఆరాటం

**ప్రజాజ్యోతి మే 16(చెన్నూరు)** సరస్వతీ పుష్కరాల నేపథ్యంలో రాష్ట్ర దేవాదాయ శాఖ వారు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలో ఎంపీ ఫోటో లేని కారణంగా ఆయన కార్యకర్తలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రుల ఎదుట నిరసన వ్యక్తం చేయడం చెన్నూరు నియోజకవర్గంలో విమర్శలకు దారి తీస్తుంది. ప్రోటోకాల్ ప్రకారం నేనున్నానని గుర్తించాలంటూ తండ్రి కొడుకులు పడుతున్న ఆరాటం విషయమై నియోజకవర్గంలో చర్చనీయం అవుతుంది. ఎంపీ, ఎమ్మెల్యే స్థానాల్లో తండ్రి కొడుకులు గెలుపొందడానికి పార్టీ జెండా మోసిన కార్యకర్తలను ఏనాడూ పట్టించుకోకపోగా, నేడు గుర్తింపు కోసం వారు ఆడుతున్న ఆరాటంపై సర్వత్రా విమర్శలు గుప్పిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో లేనప్పటికీ గత పన్నెండేళ్లుగా జెండా మోస్తూ, పార్టీని ప్రజల్లోకి తీసుకువెళ్ళేందుకు అహర్నిశలు కష్టపడ్డ కాంగ్రెస్ కార్యకర్తలను పట్టించుకోని నాయకులు నేడు వారికి గుర్తింపు లేకపోవడంతో వారు పడుతున్న హాస్యాస్పదమని, ఇప్పటికైనా గెలుపు అనంతరం కాంగ్రెస్ పార్టీలోకి వచ్చిన నాయకులను గుర్తించడం మాని నిష్పక్షపాతంగా పార్టీ గెలుపు కోసం పాకులాడిన కార్యకర్తలను గుర్తించాలంటూ నియోజకవర్గంలోని పలువురు కాంగ్రెస్ కార్యకర్తలు సూచిస్తున్నారు.



నిర్మల్ జిల్లా కుంటాల మండల కేంద్రంలో నిర్వహిస్తున్న భూభారతి రెవెన్యూ సదస్సులో పాల్గొనేందుకు విచ్చేసిన రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, డి. అనసూయ సీతక్క, అధికారులకు భైంసా హెలిప్యాడ్ వద్ద పూల మొక్కతో స్వాగతం పలికిన జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, జిల్లా ఎస్పీ జానకి షర్మిల, తదితరులు.

## జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ

# సజావుగా సాగుతుంది

### కలెక్టర్ అభిలాష అభినవ్



2

## అకాల వర్షాల వల్ల రైతులు నష్టపోకుండా

# చర్యలు తీసుకోవాలి

వరి ధాన్య సేకరణ కేంద్రాలు లోతట్టు ప్రాంతాల్లో ఉండకూడదు

వాతావరణ మార్పుల కనుగు ణంగా రైతులు వరి ధాన్యం త డవకుండా జాగ్రత్తపడాలి

రాష్ట్ర మంత్రులు తమ కుమా ర్ రెడ్డి, తుమ్మల నాగేశ్వర రా వు, పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామ కృష్ణా రావు





2



## చెన్నూర్ పోస్ట్ ఆఫీసులో సేవల ప్రతిరూపం లక్ష్మీనారాయణ బదిలీపై మహాదేవపూర్‌కు

**ప్రజాజ్యోతి మే 16(చెన్నూర్)** చెన్నూర్ పోస్ట్ ఆఫీస్‌లో అసిస్టెంట్ పోస్ట్ మాస్టర్‌గా విధులు నిర్వహించిన లక్ష్మీనారాయణ బదిలీపై మహాదేవపూర్‌కు పోస్ట్ మాస్టర్‌గా వెళ్లారు. తన సేవా కాలంలో ఆయన ప్రజలకు అందించిన మానవీయ సేవలు, సమర్ధతతో చేసిన పని విధానం ప్రతి ఒక్కరినీ ఆకట్టుకున్నాయి. తన విధులన్నింటినీ బాధ్యతతో నిర్వహిస్తూ, ప్రజల అవసరాలను పరిగణలోకి తీసుకుంటూ అనేక సేవలను సమర్ధవంతంగా అందించారు. లేఖల పంపకంలో వేగం, పంపిణీ సౌలభ్యం, ఖాతాదారులకు వేళాపాళా సేవలు వంటి అనేక విషయాల్లో విశేష కృషి చేశారు. ఆయన బదిలీ సందర్భంగా పలువురు ఉద్యోగస్తులు, స్థానిక ప్రముఖులు ఆయనను శాలువాతో సన్మానించి, సేవలను మరవలేనివిగా అభివర్ణించారు. లక్ష్మీనారాయణలాంటి అధికారులు ప్రతి శాఖలో అవసరమని, సేవాభావం ఉన్నవారు చిరకాలం గుర్తుండిపోతారని పలువురు పేర్కొన్నారు. మహాదేవపూర్‌కు బదిలీ అయిన లక్ష్మీనారాయణకు చెన్నూర్ ప్రజల నుంచి శుభాకాంక్షలు వెల్లువెత్తుతున్నాయి.



## జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా సాగుతుంది

**కలెక్టర్ అభిలాష అభినవ్**

**నిర్మల్ జిల్లా ప్రతినిధి, మే16 (ప్రజాజ్యోతి).** జిల్లాలో యాసంగి ధాన్యం సేకరణ ప్రక్రియలో ఎలాంటి అవాంతరాలు తలెత్తకుండా సజావుగా సాగుతోందని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు. హైదరాబాద్ నుండి శుక్రవారం మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావుతో కలసి జిల్లా కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, పౌర సరఫరాల శాఖ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఇప్పటివరకు జిల్లాల వారీగా కొనుగోలు చేసిన ధాన్యం, అంచనాల వివరాలను కలెక్టర్లతో సమీక్షించారు. రైతుల నుంచి వరి ధాన్యాన్ని సమర్ధవంతంగా కొనుగోలు చేసి, వెంటనే మిల్లులకు తరలించాలని సూచించారు. లారీల కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని, ఎక్కడా అధికంగా తూకం వేయకూడదని అధికారులకు మంత్రి స్పష్టం చేశారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా సాగుతుందని తెలిపారు. ఇప్పటివరకు జిల్లాలో కొనుగోలు చేసిన వరి ధాన్యం వివరాలు, ఇంకను కొనుగోలు చేయాల్సిన అంచనాలు వెల్లడించారు. కొనుగోలు ప్రక్రియలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం అధికారులతో కలెక్టర్ మాట్లాడుతూ, కొనుగోలు ప్రక్రియను నిర్దిష్ట గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల్లో టార్పాలిన్‌లు అందుబాటులో ఉంచాలని, ట్యాబ్‌ల ద్వారా రోజువారీగా కొనుగోలు వివరాలు నమోదు చేయాలని సూచించారు. రిజిస్టర్లు పకడ్బందీగా నిర్వహించాలని, తేమ పేరుతో రైతులనుండి అధికంగా ధాన్యం సేకరిస్తే సంబంధిత కేంద్రాల నిర్వాహకులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇప్పటికే 60 శాతం ధాన్యం సేకరణ పూర్తీ అయిందని, రైతులెవరూ ఆందోళన చెందవద్దని ప్రతి ధాన్యపు గింజను కొనుగోలుకు చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ వివరించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, ఆర్డీవో, ఇంచార్జీ డి ఎస్ ఓ కోమల్ రెడ్డి, సివిల్ సప్లయిస్ డిఎం సుధాకర్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## నకిలీ దస్తావేజులు పత్రాలు సృష్టించి
# ప్రభుత్వ భూమి కబ్జాకు యత్నం



**మొదటి పేజీ తరువాయి...**

కట్టడాల ను కూల్చివేశారు. చుట్టూ వేసిన పెన్సింగును సైతం తీసివే శారు. జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఆదేశాల మేరకు రెవెన్యూ సి బ్బంది శుక్రవారం పర్యటించి ప్రభుత్వ భూమి సర్వే నెం.72 బట్టిసావర్గాం శివారం న్యూ హౌసింగ్ బోర్డు అనుకోని ఉన్న టువంటి భూమిలో అక్రమంగా సిమెంట్ పోల్స్ తో ఫెన్సింగ్ వే శారు అన్న సమాచారం నిమి త్తము రెవిన్యూ సిబ్బంది వెళ్లి విచారణ చేయగా అజుముల్ ఖాద్రి %ూ/శీ% ఇబ్రహీం ఖాద్రి ఈ భూమి మాది పాస్ బుక్ ఉంది కావున మేమే ఫెన్సింగ్ వేశా ము అని చెప్పారు. అధికారు లు కార్యాలయ రికార్డ్స్ పరిశీ లించగా అనగా ఖస్రా పహని 1954-55, తిన్నాల పహని 1955-58, 1961-62 పహని ని పరిశీలించగా ఈ భూమి స ర్కారీ పొరంబోక్ అని నమోదు అయి ఉంది. ప్రభుత్వ రెవే న్యూ శాఖా అస్సైన్మెంట్ ఉత్త ర్వులు 1406, తేది: 25.07. 1958,పిఓటి యాక్టు , 1977 ఉల్లంగించడం వల్ల అప్పటి త హసిల్దార్, ఆదిలాబాద్ నోటీ సులు జారీచేసి సర్వే నెం.72 లో 5.00 ఎకరాలు ప్రభుత్వం ఆధీనంలోకి తీసుకోనబడింది, అందువలన సంబంధితులకు నోటీసులు జారీచేసి తగు సమ యం ఇచ్చినాకుడా వారు ఆక్ర మణ ఫెన్సింగ్ తొలగించలేదు. అయితే రెవిన్యూ, పోలీస్ శా ఖా ఆధ్వర్యంలో తేది: 14.05. 2025 నాడు అక్రమ ఫెన్సింగ్ తొలగించి సర్వే నెం.72 ప్రభు త్వ భూమి అని ఇందులో ప్రవే శిం చరాదని, ఎటువంటి ఆక్ర మణలు చేయరాదని ఆక్రమ ణలు చేసినచో చట్టరిత్యా శిక్షా ర్హులు అని బోర్డు పెట్టినట్లు అధికారులు తెలిపారు.

# అకాల వర్షాల వల్ల రైతులు నష్టపోకుండా చర్యలు తీసుకోవాలి

**వరి ధాన్య సేకరణ కేంద్రాలు లోతట్టు ప్రాంతాల్లో ఉండకూ డదు**

**వాతావరణ మార్పులకనుగుణంగా రైతులు**

**వరి ధాన్యం త డవకుండా జాగ్రత్తపడాలి**

**రాష్ట్ర మంత్రులు తమ కుమా ర్ రెడ్డి, తుమ్మల నాగేశ్వర రా వు,**

**పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామ కృష్ణా రావు**



**ఆదిలాబాద్ బ్యూరో మే 16, (ప్రజా జ్యోతి)** అకాల వర్షాల వల్ల రైతులు జాగ్రత్తలు పాటించాలని వరిధాన్య సేకరణ కేంద్రాలు లోతట్టు ప్రాంతాల్లో ఉండకూడదని వాతావరణ మార్పులకు అనుగుణంగా రైతులు వారి ధాన్యము తగలకుండా జాగ్రత్త పడాలని తెలంగాణ రాష్ట్ర మంత్రులు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సూచించారు.వరి ధాన్యం కొను గోలు, ఇతర అంశాల పై రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, వ్యవ సాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రా మకృష్ణా రావు, ఇతర ఉన్నతా ధికారులతో కలిసి శుక్రవారం సాయంత్రం వీడియో కాన్ఫరె న్స్ నిర్వహించి పలు సూచన లు చేశారు.ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ, వరి ధాన్య సేకరణ కేంద్రాలు లోత ట్టు ప్రాంతాలలో ఉండకూడద ని, వాతావరణ మార్పులకు అ నుగుణంగా రైతులు వరి ధాన్య ము తడవకుండా జాగ్రత్త పడా లన్నారు. సంభందిత సంస్థ అ ధికారులు వరి ధాన్య సేకరణ కేంద్రాలను సందర్శించి అక్కడ సరిపడ సౌకర్యాలు ఉన్నాయో లేదో నిర్ధారించాలని అన్నారు. జిల్లా మేనేజర్, పౌర సరఫరాల సంస్థ ద్వారా సరిపడ గన్ని సం చులు, వరి ధాన్య సేకరణ కేం ద్రాలలో అందుబాటులో ఉం చాలని, వ్యతిరేక వార్తలు ప్రచు రితం కాకుండా జాగ్రత్త పడాల ని అన్నారు. ధాన్యం తరిలించే సమయములో అన్ని వైపుల నుండి కప్పి తరలించాలని, కాంట్రాక్టర్లు వరి ధాన్యం ఎప్ప టికప్పుడు తరలించాలన్నారు. ఈ సందర్భంగా కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుం డి పాల్గొన్న జిల్లా కలెక్టర్ రాజ ర్షి షా మాట్లాడుతూ, జిల్లాలో యాసంగి (2024-25) సంవ త్సరానికి గాను 467 మెట్రిక్ ట న్నుల వరి పంట వస్తుందని అంచనా వేయడం జరిగిందని, రైతులకు మద్దతు ధర గ్రేడ్ -ఏ రకానికి రూపాయలు 2320/-, సాధారణ రకానికి రూపాయ లు 2300/-, అదనంగా బోనస్ 500 రూపాయలు సన్నరకం ధాన్యానికి ఇవ్వడం జరుగు తుందని తెలిపారు. ఇప్పటి వరకు జిల్లాలో 26 మంది రైతు లనుండి 110 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందని, టార్పాలిన్, ప్యాడి క్లినర్, గన్ని బ్యాగులు తూకం యంత్రాలు, ఇతర అవసర మైన సామాగ్రిని అందుబాటు లో ఉంచడం జరిగిందని తెలి పారు. కొనుగోలు చేసిన ధా న్యాన్ని వెంటనే మిల్లుకు తర లించడం జరుగుతుందని, రై తులు ఈ అవకాశాన్ని సద్విని యోగం చేసుకోవాలని విస్తృత అవగాహన కల్పించడం జరిగిం దని తెలిపారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ శ్యామలాదేవి, జిల్లా పౌర సర ఫరాల శాఖ అధికారి వాజిద్ అలీ, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి శ్రీధర్ స్వామి, జిల్లా పౌరసరఫరా శాఖ మేనేజర్ సుధారాణి, తదితరులు, పా ల్గొన్నారు.

## పశువులను గోశాలకు తరలింపు



**రామకృష్ణాపూర్, మే16 (ప్రజాజ్యోతి):** పశువులు రోడ్ల పై గాని, వీదుల్లో కనిపిస్తే వాటిని నేరుగా గోశాలకు తరలిస్తామని క్యాతనపల్లి మున్సిపల్ కమిషనర్ జి రాజు, పట్టణ ఎస్ఐ జి రాజశేఖర్ లు మే 09, 2025 న ఒక ప్రకటనలో తెలిపారు. పశువుల యజమానులు పశువులను యదేచ్ఛగా వదిలి వేయడం వలన రోడ్లపై, పురవీధులో పశువులు సంచరించడంతో వాహనదారులకు, పాదాచారులకు ప్రమాదాలు జరుగుతున్నాయని పత్రికా ప్రకటన ద్వారా తెలియజేసిన పశు యజమానులు వాటిని తీసుకపోనందున కొన్ని పశువులను శుక్రవారం మున్సిపాలిటీ, పోలీస్ శాఖ ఆధ్వర్యంలో గోశాలకు తరలించడం జరిగిందని తెలిపారు. మిగిలిన పశువులను మరికొన్ని రోజుల్లో గోశాలకు తరలిస్తామని తెలిపారు.

# వేసవికాలం పూర్తయ్యే వరకు ఎలాంటి నీటి ఇబ్బందులు ఎదురు కావద్దు

## నీటి ఎద్దడి లేకుండా అధికారులు పటిష్ట చర్యలు తీసుకోవాలి

## జిల్లా కలెక్టర్ రాజర్షి షా






**ఆదిలాబాద్ బ్యూరో మే 16, (ప్రజా జ్యోతి)** ఆదిలాబాద్ జిల్లాలో ప్రజలు ఎలాంటి నీటి ఎద్దడి ఎదుర్కో కుండా పటిష్టమైన చర్యలు తీ సుకోవాలని, వర్షాకాలం ప్రారం భం అయ్యేవరకు, భూమిలో నీటి నిలువ వచ్చేవరకు ప్రజ లు నీటి ఇబ్బందులు ఎదుర్కో కుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఆదేశించారు. జిల్లా కలెక్టర్ రాజర్షి షా తన ఛాంబర్‌లో శుక్రవారం ఈ ఈ, డీఈఈ లతో వేసవిలో నీ టి సరఫరా పనుల పురోగతిని సమీక్షించారు. 24 పనులు మంజూరు కాగా అందులో నుంచి 5 పనులు పూర్తయ్యా యని11 పనులు పురోగతి లో ఉన్నాయని , 8 పనులు ప్రారం భం కాలేదని మిషన్ భగీరథ ఈఈ చంద్ర మోహన్ తెలిపా రు. వేసవి లో గ్రామాల్లో త్రాగు నీటి సరఫరాలో సమస్య తలె త్తకుండా తగు జాగ్రత్తలు తీసు కోవాలని, ప్రత్యామ్నాయ ఏ ర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఆర్ డబ్లు ఎస్ అధి కారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ వేసవి కాలం నే పథ్యంలో ప్రజలకు త్రాగునీరు సరఫరాలో ఆటంకం కలగకుం డా చూసుకోవాలని, అవసరం ఉన్నచోట స్థానిక వాటర్ సోర్సె స్ లను, వాటర్ ట్యాంకర్లను వినియోగించు కోవాలన్నారు. మిషన్ భగీరథ, పంచాయితీ రాజ్ శాఖ అధికారులు సమ న్వయంతో పనిచేయాలని, పై ప్ లైన్లు డ్యామేజ్ కాకుండా చ ర్యలు తీసుకోవాలని, నీరు వృ థా కాకుండా చూసుకోవాలన్నా రు. ఈ సందర్భంగా జీపీ ల వా రీగా ఎక్కడెక్కడ విద్యుత్ అ సౌకర్యం, భగీరథ నీటి సమస్య లు ఉన్నాయో అడిగి తెలుసు కొని సమస్య ఉన్న చోట నీటి సరఫరా ట్యాంకర్ల తో ప్రత్యా మ్నాయ ఏర్పాట్లు చేయాలని, పైప్ లైన్ డ్యామేజ్ అయితే వెంటనే మరమత్తులు చేపట్టా లని, సీసీ రోడ్లు వలన పైప్ లై న్లు డ్యామేజ్ అయినా వాటికి సంబంధించి తగు చర్యలు చే పట్టాలని సూచించారు. ఇంట్రా, గ్రిడ్, పంచాయితి, ఆర్ డబ్లు ఎస్ అధికారులను వారి వారి ప్రోగ్రెస్ ను కలెక్టర్ కు తెలిపా రు. గ్రామాల్లో నీటి సరఫరా లో ఎలాంటి ఇబ్బందులు తలెత్త కుండా చర్యలు తీసుకోవాలని, లీకేజ్ లు ఏమైనా ఉంటె యు ద్ధ ప్రాతిపదికన పూర్తీ చేసి ని రంతరం నీటి సరఫరా జరగాల న్నారు. ఈ సమీక్ష సమావేశం లో ఈఈ చంద్ర మోహన్, ఆర్ డబ్లు ఎస్ డిఈ , ఏఈ తదిత రులు పాల్గొన్నారు.



## బాసర క్షేత్రాన్ని వివాదాల్లోకి లాగడం పద్ధతి కాదు

**బాసర మే 16 (ప్రజా జ్యోతి)** బాసర బాసర క్షేత్రాన్ని అనవసరంగా వివాదాల్లోకి లాగడం పద్ధతి కాదని మాజీపీఎస్సీ ఎస్ చైర్మన్ నూకం రామారావు అన్నారు. శుక్రవారం ఆయన నివాసంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఆలయ ప్రధాన అర్చకుని పై దాడి చేయడం అనే పదం వాడడం సబబు కాదన్నారు. పూజారి తో వాగ్వాదం జరిగిన మాట వాస్తవమే గాని దాడి చేశాను అని అనడం అవివేకమని పేర్కొన్నారు. ఆలయానికి చెందిన ప్రధాన అర్చకునిగా వేద భారతి పీఠంపై ఆకస్ చూపెట్టడం పద్ధతి కాదని వారించా అనే తప్పు దాడి అనే పదం వాడడం పై అభ్యంతరం వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. చిన్న విషయాన్ని పెద్దదిగా చూపెట్టి మిగతా పార్టీ నాయకులు తమ పబ్బం కడుపుకోవడానికి ప్రధాన అర్చకుని పావుగా వాడుకుంటున్నారు. ప్రజలకు అన్ని నిజాలు బయటపడతాయని పేర్కొన్నారు. విలేకరుల సమావేశంలో ఆయా పార్టీల నాయకులు బి రమేష్ శివాజీ గంగారావు విజయరావు గణేష్ రాజేందర్ నరేష్ తదితరులు ఉన్నారు.



## సామాజిక సేవకుని పుట్టినరోజు వేడుకలు

**బాసర మే 16 (ప్రజా జ్యోతి)** బాసర మండల కేంద్రంలోని వాసవి రెస్టారెంట్ యజమాన్యం శుక్రవారం సామాజిక సేవకుడు వాసవి రెస్టారెంట్ సిబ్బంది అయినటువంటి జంగం మహేష్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు వాసవి రెస్టారెంట్ యజమాని గా దేవర్ సంతోష్ గాదేవర్ గణేష్ సిబ్బంది అయినటువంటి జంగం మహేష్ శాలువాతో సత్కరించి శు భాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో మీడియా మిత్రుడు రాజేందర్ వాసవి రెస్టారెంట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



## జైనూర్‌లో డెంగ్యూ దినోత్సవం ర్యాలీ

**జైనూర్, మే 16 (ప్రజా జ్యోతి)** కొమరం భీమ్ అసిఫాబాద్ జిల్లా జైనూర్ మండల కేంద్రంలోని డెంగ్యూ డే దినోత్సవం పురస్కరించుకొని శుక్రవారం రోజున మండల కేంద్రంలోని జైనూర్ ప్రభుత్వ ఆసుపత్రి వైద్య అధికారులు, ఉద్యోగులు ర్యాలీ నిర్వహించారు. డెంగ్యూ జ్వరం ప్రబలకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన నినాదాలు చేశారు. ఈ ర్యాలీ కార్యక్రమంలో జై నూర్ వైద్యాధికారి ఉదయ్ కిరణ్ మలేరియా శాఖ సబ్ యూనిట్ అధికారి గణేష్ జాదవ్, హెల్త్ అసిస్టెంట్ జలపత్, వైద్య ఉద్యోగులు,ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.



## మాజీ ఎంపీటీసీని పరామర్శించిన మంతెన సమ్మయ్య

**ప్రజాజ్యోతి మే 16(చెన్నూరు)** బీమారం మండల ఎంపీటీసీ జలంపల్లి తిరుపతి తండ్రి చంద్రయ్య ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబాన్ని బీమారం మండల కాంగ్రెస్ నేత మంతెన సమ్మయ్య శుక్రవారం రోజున పరామర్శించారు. అనంతరం చంద్రయ్య చిత్రపటానికి పూలు వేసి నివాళులు అర్పించి, తిరుపతి సన్నిహితుడిగా వారికి ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని సమ్మయ్య హామీ ఇచ్చారు.



## నిబంధనలు అతిక్రమించిన వారిపై కఠిన చర్యలు

**దండేపల్లి,ప్రజాజ్యోతి:** నిబంధనలు అతిక్రమించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని మంచిర్యాల ఏసీపీ ఆర్ ప్రకాష్ అన్నారు. శు క్రవారం దండేపల్లి మండలంలోని గూడెం అంతర్ జిల్లా పోలీస్ చెక్ పోస్ట్ వద్ద ఏసీపి ఆర్ ప్రకాష్,లక్షెట్టిపేట సీఐ అల్లం నరేందర్, దండేపల్లి ఎస్సై తహసీనుద్దీన్ వాహనాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ జూన్ 7 న నిర్వహించనున్న బక్రీద్ పండుగ సందర్భంగా నిబంధనలను అతిక్రమించిన వారిపై కఠిన చర్యలు తీసుకొనున్నట్లు తెలిపారు. ఎలాంటి ధ్రువీకరణ అనుమతి,కొనుగోలు రసీదులు లేకుండా పశువులను వాహనాల్లో తరలించినట్లయితే వారిని పట్టుకుని కేసు నమోదుచేసి,వాహనాలను సీజ్ చేయనున్నట్లు పేర్కొన్నారు. వారి వెంట సిబ్బంది పాల్గొన్నారు.



## అటవీ హక్కు చట్టాన్ని అమలు చెయ్యాలి

### సంకె రవి, సీపీఎం జిల్లా కార్యదర్శి

**ప్రజాజ్యోతి మే 16(చెన్నూరు)** ఫారెస్టు అధికారులు పోడు రైతుల పట్ల వ్యవహారిస్తున్న తీరును నిరసిస్తూ, 2006 అటవీ చట్టాన్ని అమలు చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి సంకె రవి డిమాండ్ చేశారు. అధికారంలో ఉండి కూడ చట్టాన్ని అమలు చెయ్యని బీజేపీ, కాంగ్రెస్, పార్టీలు ప్రజలకు సమాధానం చెప్పాల్సిన భాధ్యత ఉన్నదని, పోడు సాగులో ఉన్న ప్రతి ఎకరానికి హక్కు పత్రాలిచ్చి పోడు రైతులను ఆదుకోవాలని ఆయన అన్నారు. ఫారెస్ట్ శాఖ అధికారుల బెదిరింపులు బేషరతుగా నిలిపివేయాలని, సీపీఎం పార్టీ తరపున తాము డిమాండ్ చేస్తున్నామని, శుక్రవారం రోజున కోటపల్లి మండలంలోని లింగన్నపేట, రొయ్యల పల్లి గ్రామల్లోని ఆదివాసీలు పేదలతో నిర్వహించిన సమావేశంలో ఆయన పేర్కొన్నారు. 2006 అటవీ హక్కుల చట్టం వచ్చి 19 సం.రాలు గడిచిపోయిన నేటికీ పోడు సాగులో ఉన్న భూములకు హక్కు పత్రాలివ్వలేదని, కానీ చట్టాన్ని అమలు చెయ్యని ప్రభుత్వాలు, పారెస్టు శాఖ అధికారులు, నేడు పోడు సాగుదారులను వ్యవసాయం చేయవద్దని గ్రామాల్లో ప్రజలను బెదిరించడం జరుగుతుందని, వీటిని విరమించుకోని ముందు చట్టాన్ని అమలు చేసి చట్ట ప్రకారం హక్కు పత్రాలివ్వాలని ప్రభుత్వాన్ని రవి కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి ఎర్మ పున్నం, జిల్లా ఉపాధ్యక్షురాలు సిడం సమ్మక్క, నాయకులు నాయిని భీమయ్య, ఆత్రం చిన్నన్న, బాగల సమ్మయ్య, బాగల చంద్రన్న, కరపేత పొట్టి, ఆత్రం శ్రావణ్, ఆత్రం సంపత్ అదితరులు పాల్గొన్నారు.



# రైతులకు అవగాహన కల్పిస్తున్న శాస్త్ర వేత్తలు

### హాజరైన అధికారులు రైతులు
### జాతర్ల లో రైతులకు అవగాహన సదస్సు

**బజార్హత్నూర్ ప్రజా జ్యోతి మే 16** బజార్ హత్నూర్ మండల కేంద్రంలోని జాతర్ల గ్రామంలో రైతు అవగాహన సదస్సు భాగంలో రైతు ముంగిట శాస్త్ర వేత్తలు కార్యక్రమం లో భాగంగా శుక్రవారం రోజు బజార్ హత్నూర్ మండలంలోని జాతర్ల గ్రామం లో రైతు సదస్సు ఏర్పాటు చేసి వ్యవసాయ శాస్త్ర వేత్తలతో రైతులకు అవగాహన కల్పించారు. ఎటువంటి విత్తనాలు కొనాలి, భూమి రకాలు, వ్యవసాయ పద్ధతులు, తదితర అంశాలు రైతులకు శాస్త్ర వేత్తలు క్షుణ్ణంగా వివరించారు. రైతుల సందేహాలను నివృత్తి చేస్తూ పంటలు అధికంగా దిగుబడులు సాదించాలనేధి తెలిపారు. పెట్టుబడులు తక్కువ పెట్టి లాభం పొందే తీరు వివరంగా తెలిపారు. ఈ కార్యక్రమం లో శాస్త్ర వేత్తలు ఎం. రాజేందర్ రెడ్డి, రఘువీర్, అనిల్ కుమార్ లు మండల వ్యవసాయ అధికారి మహమ్మద్ సౌద్, వ్యవసాయ విస్తరణ అధికారి ఏ. రాజేశ్వర్, జాతర్ల ప్రముఖులు నాగోరావ్, ఈశ్వర్, దేవురావ్, బలిరామ్, చందన్సార్, పలువురు రైతులు తదితరులు పాల్గొన్నారు



## ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ఆధ్వర్యంలో బ్యాంకు సత్య జన్మదిన వేడుకలు

**బాసర మే 16 (ప్రజా జ్యోతి)** బాసర మండల కేంద్రంలోని ఎస్బిహెచ్ బ్యాంక్ సిబ్బంది అయినటువంటి బ్యాంక్ సత్య పుట్టినరోజు వేడుకలను శుక్రవారం ఇందిర మహిళా శక్తి క్యాంటీన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు సత్యాను ఇందిర మహిళ శక్తి కాంటీన్ ప్రొప్రైటర్ గంగామణి శాలువాతో సత్కరించి అభినందించారు ఈ కార్యక్రమంలో వాసవి రెస్టారెంట్ సిబ్బంది మహేష్ రాజు సచిన్ కృష్ణ బిట్టు మీనమ్మ తదితరులు పాల్గొన్నారు

# ఖానాపూర్ పట్టణంలో ట్రాఫిక్ సమస్య

### పూర్తికాని రోడ్డు వెడల్పు పనులు
### ఇబ్బందుల్లో వాహనదారులు ప్రజలు ప్రయాణికులు

ఖానాపూర్ ఏప్రిల్ 16 (ప్రజా జ్యోతి ) ఖానాపూర్ పట్టణంలో రోడ్డు వెడల్పు పనులు గత మూడేళ్లుగా పెండింగ్లో ఉండడం వల్ల తీవ్రమైన ట్రాఫిక్ సమస్య ఏర్పడింది దీంతో వాహనదారులు ప్రయాణికులు నాన ఇబ్బందులకు గురి అవుతున్నారు స్థానిక జంగల్ హనుమాన్ శివ సాయి ఆలయం నుండి ఖానాపూర్ బస్టాండ్ వరకు జరగవలసిన రోడ్డు పనులు ప్రభుత్వ జూనియర్ కళాశాల వైపు ప్రహార గోడా కూల్చి దాని ముందు కబ్రస్థానం ఉండటం వల్ల అక్కడే వరకే పనులు ఆపేశారు దానికి వంద మీటర్ల ముందు నుంచి రోడ్డు వెడల్పు కాకుండానే మద్య డివైడర్ నిర్మించ డం వల్ల ప్రమాదాలు జరిగేందుకు సూచి కలుగా మారాయి కాంట్రాక్టర్ ఇష్టానుసారం పనులు చేయడం వల్ల స్థానిక నాయకత్వలోపంతో సెంటర్ లైటింగ్ తో కూడిన రోడ్డు వెడల్పు పనులు అత్యంత దారుణంగా తయారై బస్సులు ప్రైవేట్ వాహనాలు ఒకే సార్ రావడంతో తీవ్ర అంతరాయం కలిగి ప్రయాణికులతో పాటు ప్రజలకు ఇబ్బందులు కలుగుతున్నాయి బస్టాండ్ మూలమలుపు అంబేద్కర్ చౌక్ వద్ద మరి ఇరుకు కావడం వల్ల బస్టాండ్ వెలపాల నుండి బయటకు వచ్చే వాహనాల ఒకటి ఒకటి ఢీకొనే పరిస్థితులు నెలకొంటున్నాయి పాత బస్టాండ్ అంబేద్కర్ చౌక్ నుండి నేరుగా తాసిల్ కార్యాలయం ప్రభుత్వ ఆసుపత్రి పోలీస్ స్టేషన్ అంగడి బజార్ అత్యంత ట్రాఫిక్ తో కూడి ఉండడం వల్ల ఇబ్బందులు కలగగ దీనికి తోడు రోడ్డుకు ఇరువైపులా తాత్కాలిక



పండ్ల ఇతరత్రా దుకాణాలు ఏర్పాటు చేసి మరింత ఇబ్బందికర పరిస్థితి నెలకొంది ఇప్పటికైనా ఖానాపూర్ పట్టణంలో కుల మతాలకతీతంగా రోడ్డు వెడల్పు కార్యక్రమాలు స్థానిక జంగల్ హనుమాన్ దేవాలయం నుండి తెలంగాణ చౌక్ నుండి నేరుగా పోలీస్ స్టేషన్ వరకు వెంటనే పూర్తి చేయాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు



## ఖానాపూర్ పట్టణ బిజెపి పూర్తి కార్యవర్గం

**ఖానాపూర్ మే 16( ప్రజా జ్యోతి)**భారతీయ జనతా పార్టీ ఖానాపూర్ పట్టన పూర్తి స్థాయి కమిటీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ ఆకుల శ్రీనివాస్, అసెంబ్లీ కన్వీనర్ అంకం.మహేందర్, నల్ల రవీందర్ రెడ్డి సమక్షంలోప్రకటించిన బీజేపీ ఖానాపూర్ పట్టాన అధ్యక్షులు కీర్తి మనోజ్ ఈ కమిటీ బీజేపీ జిల్లా అధ్యక్షులు రితేష్.రాథోడ్ ఆదేశానుసారం ప్రకటించడం జరిగిందని అన్నారు ఉపాధ్యక్షులుగా జెట్టి సురేందర్ ఆసం సాయి.మాదాసు మురళి.దానపెల్లి సుధాకర్., జనరల్ సెక్రెటరిలుగా కొండవేణి రమేష్, దాసరి శ్రీనివాస్.సెక్రెటరిలుగ కత్తుల శ్రీకాంత్.బొండిగల్ల సుమంత్.దుర్గి అజయ్ గౌడ్.పంబాల ప్రశాంత్. కోషాదికారిగా అన్నపెన్న రాజశేఖర్ లను నియమించడం జరిగి%శీ%ధని మనోజ్ తెలిపారు కార్యవర్గ సభ్యులు గా29మంది బీజేపీ నాయకులు5గురు మహిళ కార్యవర్గ సభ్యులు మొత్తం34మంది బీజేపీ సభ్యులతో పూర్తి స్థాయి పట్టణ కమిటీ ఏర్పాటు చేసి ప్రకటించడం జరిగిందని పట్టణ అధ్యక్షులు మనోజ్ తెలిపారు



## బోధనకుర్తి చింతల పెట సిసి రోడ్లకు భూమి పూజ

**ఖానాపూర్ మే 16( ప్రజా జ్యోతి )** ఖానాపూర్ శాసనసభ్యులు వెద్మ బొజ్జు పటేల్ ఆదేశాల మేరకు ఖానాపూర్ మండలంలోని బాధనకుర్తి చింతలపేట గ్రామాల లోని నూతన సిసి రోడ్లకు భూమి పూజ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అబ్దుల్ మాజిద్ చేశారు ఖానాపూర్ పట్టణంతోపాటు మండలంలోని పలు గ్రామాల్లో నిర్మాణ కార్యక్రమాలు జరుగుతున్నాయని ఇందులో భాగంగానే ఈ గ్రామాల్లో ప్రారంభిస్తున్నట్లు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మాజీద్ అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దోనికేని దయానంద్, తాజా మాజీ మున్సిపల్ చైర్మన్ రాజుర సత్యం, గ్రామ అధ్యక్షులు సజ్జు, ఖానాపూర్ పట్టణ అధ్యక్షులు నిమ్మల రమేష్, నాయకులు ఆకుల వెంక గౌడ్ తోట సత్యం జంగిలి శంకర్, మసుల లక్ష్మీ రాజం,గుడాల రాజన్న,బాశెట్టి నరసయ్యా, అద్వల శంకర్, గంగారెడ్డి,బాదనకుర్తి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# ప్రతివారం గ్రామాలను సందర్శించి సమాచార వ్యవస్థను పటిష్టం చేయాలి

### జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్
### విలేజ్ పోలీస్ ఆఫీసర్ వ్యవస్థ ను సక్రమంగా అమలు చేయాలి
### మండల పరిధిలో ఎలాంటి ఆ సాంఘిక కార్యకలాపాలు జర గకుండా పర్యవేక్షించాలి
### గంజాయి, మట్కా, గుడుంబా లాంటివి పూర్తిగా అరికట్టాలి
### బేల పోలీస్ స్టేషన్ ను పరిశీలిం చిన జిల్లా ఎస్పీ




**ఆదిలాబాద్ బ్యూరో మే 16, (ప్రజా జ్యోతి)** ప్రతివారం గ్రామాలను సందర్శిస్తూ ప్రజలతో మంచి సత్సం బంధాలను ఏర్పరచుకొని స మాచార వ్యవస్థను పటిష్టంగా నిర్మించాలని ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎ స్ తెలిపారు. శుక్రవారం స్థానిక బేల మండల పోలీస్ స్టేషన్ ను సాయంత్రం సమయంలో జిల్లా ఎస్పీ సందర్శించి పరిశీలించా రు. ఈ సందర్భంగా సిబ్బంది తో మాట్లాడుతూ విలేజ్ పోలీ స్ ఆఫీసర్ వ్యవస్థను సక్రమం గా అమలు చేయాలని తెలియ జేశారు. పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదులను విలేజ్ పోలీసు ఆఫీసర్ విచారణ జరిపి సరైన రిపోర్టును పోలీస్ స్టేషన్ లో అందజేయాలని సూచించారు. ప్రతివారం కేటాయించిన గ్రా మాలను విలేజ్ పోలీస్ ఆఫీస ర్ సందర్శిస్తూ సమాచార వ్యవ స్థను పటిష్టం చేసుకోవాలన్నా రు. అదేవిధంగా గ్రామాల పరి ధిలో ఎలాంటి ఆసాంఘిక కా ర్యకలాపాలు గంజాయి, గు డుంబా, మట్కా లాంటివి నిర్వ హించకుండా నిఘా ఏర్పాటు చేయాలన్నారు. మహారాష్ట్రతో సరిహద్దుతో ఉన్న కారణంగా అసాంఘిక కార్యకలాపాలకు తావునివ్వకుండా గట్టిగా పటి ష్టంగా గస్తీ నిర్వహిస్తూ ఉండా లని సూచించారు. మండల ప రిధిలో ఓపెన్ డ్రింకింగ్ జరగ కుండా, డ్రంక్ అండ్ డ్రైవ్ టె స్టులు నిర్వహిస్తూ ప్రమాదాల ను అరికట్టాలని సూచించారు. పోలీసు సిబ్బంది విధులలో ఎ లాంటి నిర్లక్ష్యం వహించకుండా ఉండాలని తెలిపారు. స్టేషన్ లో నమోదైన కేసుల వివరాల ను పరిశీలించి ఎప్పటికప్పుడు రికార్డులను నవీకరిస్తూ ఉండా లని, ఇలాంటి పెండెన్సీ లేకుం డా చూడాలన్నారు. రిసెప్షన్ నందు ఫిర్యాదుదారుల పట్ల గౌరవంగా వ్యవహరిస్తూ వచ్చి న ఫిర్యాదులను వెంటనే సి బ్బందిని కేటాయించి సమస్య పరిష్కరించిన కృషి చేయాల న్నారు. సిబ్బంది ఎలాంటి ఇ బ్బందులు ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చా రు. ఈ కార్యక్రమంలో ఆదిలా బాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి, జైనథ్ సిఐ డి సాయినాథ్, బేల ఎస్ఐ ఎన్ నాగనాథ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## వెల్మల్ వెంకటేశ్వర ఆలయంలో

# శరణాగత దీక్షలు

**అర్చకులు ఆచార్య మంత్రరాజం వెంకట రామకృష్ణ**

**ఖానాపూర్ మే 16(ప్రజా జ్యోతి )** వినా వెంకటేశం ననాధో ననాధో సదా వెంకటేశం స్మరామి స్మరామి వెంకటరమణ సంకటహరన శ్రీవేంకటేశ్వర శరణాగతదీక్షలు పూనితే (సంకటములు) కష్టాలు తొలగిపోతాయని నిర్మల్ జిల్లా వెల్మల్ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర ఆలయ అర్చకులు ఆచార్య మంత్రరాజ్యం వెంకట రామకృష్ణ అన్నారు ప్రతి ఏటా వైశాఖ మాసంలో ఈ దీక్షలను భక్తులు తీసుకుంటారని దీన్ని శరణాగత దీక్షగా పిలవబడుతుందన్నారు అత్యంత నిష్టతో ఉదయం సాయంకాల లో రెండుసార్లు స్నానాలు ఆచరించి శ్రీ వెంకటేశ్వర ఆరాధన ధ్యేయంగా వారి నామాలు స్మరిస్తూ తరిస్తారని వెంకట రామకృష్ణ తెలిపారు అతి పురాతనమైన వెలుమలు బొప్పారం గ్రామంలో గల లక్ష్మీ వెంకటేశ్వర ఆలయాన్ని మాజీ కేంద్ర మంత్రివర్యులు సముద్రాల రేవతి వేణుగోపాల చారి ఆధ్వర్యంలో పునర్నిర్మాణం పునర్ ప్రతిష్టింపబడిందని గ్రామస్తులు తెలిపారు కమిటీ దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో ప్రతి కార్యక్రమాన్ని వైభవంగా శ్రీలక్ష్మివెంకటేశ్వర కళ్యాణం చేస్తారని అర్చకులు తెలిపారు దీక్షల వల్ల కుటుంబాల్లో అష్ట ఐశ్వర్యాలతో పాటు ఆయురా రోగ్యాలు ఇళ్లలో కలుగుతాయి అన్న నమ్మకం తో వెంకటేశ్వర దీక్షలు ప్రతి ఏటా తీసుకుంటామని దీక్ష పరులు తెలిపారు



## భక్తిశ్రద్ధలతో పెద్దమ్మ తల్లి

# నూతన విగ్రహ ప్రతిష్ఠాపణ

**దర్శించుకున్న మాజీ దేవాదాయ శాఖ మంత్రి అల్లోల**

**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,మే 16 ,( ప్రజాజ్యోతి ).** నిర్మల్ జిల్లా సోన్ మండలం మాదాపూర్ గ్రామంలో శ్రీ పెద్దమ్మ తల్లి దేవాలయం విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమానికి శుక్రవారం రోజు మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి హాజరై అమ్మవారిని దర్శించుకున్నారు. మాజీ మంత్రి అల్లోలకు వేద పండితులు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అల్లోల మాట్లాడుతూ తాను దేవాదాయ శాఖ మంత్రిగా ఉన్నప్పుడు ఈ ఆలయ నిర్మాణానికి 25 లక్షల నిధులు మంజూరు చేయించినట్లు తెలిపారు. నిర్మల్ నియోజకవర్గ పరిధిలోని అన్ని ఆలయాలను అభివృద్ధి చేసినట్లు తెలిపారు. అనంతరం ఐకె రెడ్డిని శాలువ తో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శ్రీకాంత్ యాదవ్, ప్రేమ కుమార్, గంగారెడ్డి మాజీ ఆత్మ చైర్మన్, రమేష్ మాజీ సర్పంచ్ పాకాల రామచందర్, ,వినయ్, రమేష్, రవి, గ్రామ ప్రజలు,టెంపుల్ మెంబెర్స్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు

## కోట్ల రూపాయల భూమిని అక్రమంగా

# కొట్టేయాలనే ప్రయత్నం చేసిన వ్యక్తి అరెస్ట్

**మున్సిపల్/ప్రభుత్వ భూముల ను ఆక్రమించే కబ్జాదారులు ఖబర్దార్**

**మున్సిపాలిటీ భూమికి అక్రమ దస్తావీదులు సృష్టించి,**

**నివాస ముంటున్నట్టుగా ధ్రువీ కరించి, నకిలీ పత్రాలు సృష్టిం చిన నిందితుడు**

**అక్రమ పద్ధతిలో హౌస్ నెంబర్ కేటాయించి రిజిస్ట్రేషన్ కు స హకరించిన**

**మున్సిపల్ సిబ్బం దిపై విచారణ**

**ఆదిలాబాద్ ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్లో ఇద్దరిపై కేసు**

**ఒకరి అరెస్టు, విచారణ**

**వివరాలను వెల్లడించిన ఆది లాబాద్ డీఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి**




**ఆదిలాబాద్ బ్యూరో మే 16, (ప్రజా జ్యోతి)** కోట్ల రూపాయల మున్సిపాలి టీ భూమిని అక్రమంగా రిజిస్ట్రే షన్ చేయించుకుని ఆక్రమించు కోవాలనే ప్రయత్నం చేసిన వ్య క్తిని పోలీసులు అరెస్టు చేశారు. మున్సిపల్ ప్రభుత్వ భూము లను ఆక్రమించే కబ్జాదారులు ఖబర్దార్ అంటూ పోలీసులు హెచ్చరించారు. మున్సిపాలిటీ భూమికి అక్రమ దస్తావేజులు సృష్టించి నివాసముంటున్న ట్టుగా ధ్రువీకరించి నకిలీ పత్రా లు నిందితులు సృష్టించారు. నిందితులు అక్రమ పద్ధతిలో హౌస్ నెంబర్ కేటాయించి రిజి స్ట్రేషన్ కు సహకరించిన ము న్సిపల్ సిబ్బందిపై పోలీసులు పూర్తి స్థాయిలో విచారణ జరు పుతున్నారు.ఆదిలాబాద్ ఒక టవ పట్టణ పోలీస్ స్టేషన్ లో ఇద్దరు పై కేసు నమోదు చేసి ఒ కరిని అరెస్టు చేశారు. ఈ అక్రమ రిజిస్ట్రేషన్ పై పూర్తిస్థా యిలో పోలీసులు విచారణ చేపడుతున్నారు.

**నిందితుల వివరాలు ఇలా ఉన్నాయి**

1) సయ్యద్ షాబుద్దీన్ %ం/శీ% మఖాన్ జి, భుక్తాపూర్.(ప్రస్తుతం పరారీలో ఉన్నాడు)

2 ) మహమ్మద్ అక్రమ్ %ం/శీ% ఇస్మాయిల్ %=/శీ% భుక్తాపూర్.(ప్రస్తుతం అరెస్ట్ చేశారు)

వివరాలలో

జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ ఆదిలాబాద్ జిల్లా ఎ స్పీగా బాధ్యతలు స్వీకరించిన ప్పటి నుండి అసాంఘిక కార్య కలాపాలను రూపుమాపే దిశ గా అక్రమ కార్యకలాపాలను అడ్డుకునే దిశగా కృషి చేస్తున్న సందర్భంలో ఆదిలాబాద్ పట్ట ణంలోని నిందితుడు ఏ2 అక్ర మ్ భుక్తాపూర్ లో గల మున్సి పాలిటీ ఖాళీ స్థలాన్ని ఆక్రమిం చాలనే దురుద్దేశంతో తన బం ధువైన సయ్యద్ షాబుద్దీన్ పై అక్రమ దస్తావేజులు సృష్టించి మున్సిపాలిటీ ద్వారా 35 సం వత్సరములుగా నివసిస్తున్నా ను అంటూ అక్రమ పద్ధతిలో హౌస్ నంబర్ ను తీసుకొని రి జిస్ట్రేషన్ ఆఫీస్ లో రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు. ఈ విష యాన్ని తెలుసుకున్న మున్సిప ల్ అధికారులు అతనిపై ఫిర్యా దు చేయగా ఆదిలాబాద్ ఒకట వ పట్టణ పోలీస్ స్టేషన్ లో అ తనిపై క్రైమ్ నెంబర్ 96/25తో అండర్ సెక్షన్ 329 (3), 318 (4), 336 (3), 340 (2) బి ఎ న్ ఎస్ సెక్షన్లతో కేసు నమోదు చేయడం జరిగిందని ఆదిలా బాద్ డీఎస్పీ ఎల్ జీవ న్ రెడ్డి తెలిపారు. అక్రమ పద్ధతిలో నకిలీ దస్తావీజులు సృష్టించి మున్సిపాలిటీ స్థలాన్ని కాజే యాలనే దురుద్దేశంతో ఇలాం టి చర్యలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తప్పవని ఆది లాబాద్ డీఎస్పి ఎల్ జీవన్ రెడ్డి తెలిపారు. ఈ బుక్తాపూర్ లో గల 469.44 స్క్వేర్ యా ర్డ్స్ మున్సిపాలిటీ స్థలం నకు హౌస్ నెంబర్ 6-6-36/2/1 కే టాయించడం జరిగిందని, ము న్సిపాలిటీ సిబ్బంది పాత్ర పై పూర్తి దర్యాప్తు కొనసాగుతుం దని ఒకవేళ మున్సిపాలిటీ సి బ్బంది పాత్ర తెలీనట్లయితే వా రిపై చట్టపరమైన చర్యలు తీ సు కోబడతాయని తెలియ జే శారు. ప్రభుత్వ మున్సిపాలిటీ భూములను కబ్జా చేయాలని ఆక్రమించాలని, అక్రమ పద్ధతు లలో రిజిస్ట్రేషన్ చేయించు కు నే వారి పై ఖబర్దార్ అంటూ ఆ దిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి హెచ్చరించారు. వీరందరి పై కఠినమైన నాన్ బెయిలబు ల్ సెక్షన్లతో కేసులను నమోదు చేస్తూ, పిడి ఆక్ట్ నమోదుకు సై తం వెనుకాడబోడమని హెచ్చ రించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ కబ్జాదారుల చర నుండి ప్రభు త్వ భూములను విడిపించడ మే కాకుండా వాటిని పరిరక్షిం చే బాధ్యత ప్రభుత్వ యంత్రాం గం పై ఉందంటూ దానికి జిల్లా పోలీసు యంత్రాంగం పూర్తి స హాయ సహకారాలు అందిస్తూ ఉంటుందని తెలిపారు. ఈ కా ర్యక్రమంలో ఆదిలాబాద్ వన్ టౌన్ ఇన్స్పెక్టర్ బి సునీల్ కు మార్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తాగుడుకు బానిసై తండ్రిని చంపిన కొడుకు

**ఐదు సంవత్సరాల కఠిన కారా గార**

**శిక్ష విధించిన జిల్లా ప్రధా న**

**న్యాయమూర్తి కె ప్రభాకర్ రావు**

**మహమ్మారి తాగుడికి బానిసై**

**తండ్రిని చంపిన కొడుకు పై తల్లి**

**ఫిర్యాదు.**

**కుటుంబ సభ్యుల సాక్ష్యం**

**తాగడానికి డబ్బులు ఇవ్వనం దుకనే**

**తండ్రి ని బండరాయితో కొట్టి**

**చంపిన కుమారుడు**

**నిందితునికి శిక్ష పడడంలో పో లీసు**

**సిబ్బంది చేసిన కృషిని**

**అభినందించిన జిల్లా ఎస్పీ అఖిల్**

**మహాజన్ ఐపీఎస్**

**ఆదిలాబాద్ బ్యూరో మే 16, (ప్రజా జ్యోతి)** తాగుడుకు బానిసై డబ్బులు ఇవ్వనందుకే తండ్రిని చంపిన కొడుకుకి ఐదు సంవత్సరాల కఠినకారకార శిక్ష విధిస్తూ జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఒకే ప్ర భాకర్ రావు తీర్పు వెలువరిం చారు. మహమ్మారి తాగుడికి బానిసై తండ్రిని చంపిన కొడు కు పై తల్లి ఫిర్యాదు చేశారు. కుటుంబ సభ్యులు అందుకు సాక్ష్యంగా నిలిచారు.తాగుడికి బానిసై డబ్బులు ఇవ్వనందుకే తండ్రిని బండరాయితో కొడుకు కొట్టి చంపాడు. నిందితుడికి శిక్ష పడడంలో పోలీస్ సిబ్బంది చేసిన కృషిని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజాన్ ఐపీఎస్ అభినందించారు.

**వివరాలు ఇలా ఉన్నాయి**

ముదిగంపల్లి లక్ష్మి అనే మహి ళ తన కూతురు బంధువులు చనిపోయిన కారణంగా జరిగే కార్యక్రమాలలో పాల్గొనడానికి గత 25-07-2021 న స్థానిక కేఆర్ కే కాలనీ కి వెళ్లింది. ఇం ట్లో తన భర్త ముదిగం పల్లి బొం దియాలు, తన మూడవ కు మారుడు (నేరస్తుడు) ముది గంపల్లి సురేష్ లు ఒంటరిగా ఉండడం జరిగిందని తెలిపా రు. ఫిర్యాదుదారు మహిళ మరసటి రోజు అనగా 26-07- 2021 న సాయంత్రం తిరిగి ఇంటికి రాగా వాకిట్లో తన భర్త ముదిగంపల్లి బొందియాలు రక్తపు మడుగులో ఉండడాన్ని గమనించింది. తన మూడవ కుమారుడు ముదిగంపల్లి సురేష్ తనను చూసి తండ్రిని చంపిన బండను పక్కకు పార వేసి పారిపోవడం గమనించిం ది. ఈ విషయాన్ని స్థానిక మా వల పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా ఫిర్యాదులో తన కు మారుడు సురేష్ తాగుడుకు బానిసై తన తండ్రితో తరచూ గొడవ పడుతూ డబ్బులు అడి గేవాడని, ఈ క్రమంలోనే డబ్బు లు ఇవ్వనందుకు తన తండ్రిని చంపి ఉంటాడని ఫిర్యాదు చే సింది. అప్పటి మావల ప్రొబిష నరీ ఎస్ఐ డి రాధిక ఫిర్యాదు ను స్వీకరించి క్రైమ్ నెంబర్ 91/2021, %బ/ంవఎ 302 ఞూజ% కింద కేసు నమోదు చేసుకుని సీఐ కే పురుషోత్తం అప్పటి రూ రల్ సీఐ కేసు విచారణ జరిపి చార్జ్ షీట్ దాఖలు చేయగా, ప్ర స్తుత లైసెన్ ఆఫీసర్ జి పందరి మరియు కోర్టు డ్యూటీ అధికా రి సిహెచ్ సంతోష్ లు 11 మం ది సాక్షులను కోర్టు లో హాజరు పరచగా పి పి ఎం మధుకర్ నే రాన్ని రుజువు చేయించగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి కే ప్రభాకర్ రావు తీర్పును వెలు వరిస్తూ ముద్దాయికి ఐదు సం వత్సరముల కఠిన కారాగార శిక్ష, ఒక వెయ్యి రూపాయల జరిమానా విధించారని కోర్టు లై సెన్ అధికారి జి పందరి తె లిపారు. నిందితుడికి శిక్ష పడ దంలో జిల్లా పోలీసు యంత్రాం గం సాక్షులను ప్రవేశ పెట్టడం లో కేసు విచారణ చేయడంలో కృషి చేసిన సిబ్బందిని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపి ఎస్ ప్రత్యేకంగా అభినందించా రు.

# భూభారతితో భూసమస్యలకు శాశ్వత పరిష్కారం





## మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,మే16 ,( ప్రజాజ్యోతి).** రైతుల భూసమస్యలకు శాశ్వత పరిష్కారం కల్పించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం భూభారతి చట్టాన్ని తీసుకొచ్చిందని రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెల్లడించారు. నిర్మల్ జిల్లా కుంటాల మండల కేంద్రంలోని మున్నూరుకాపు సంఘ హాలులో శుక్రవారం నిర్వహించిన భూభారతి గ్రామ రెవెన్యూ సదస్సులో మంత్రి డి. అనసూయ (సీతక్క), సీసీఎల్ఏ కమిషనర్ నవీన్ మిట్టల్, కలెక్టర్ అభిలాష అభినవ్, శాసన సభ్యులు, అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ప్రజల భూసమస్యలు తొలగించేందుకు భూభారతి చట్టం ప్రభావవంతంగా అమలవుతుందన్నారు. రెవెన్యూ సేవలను పారదర్శకంగా, వేగంగా అందించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టామన్నారు. భూములకు సంబంధించి వాస్తవిక డేటాతో పత్రాలు ఇవ్వడం వల్ల భవిష్యత్తులో వివాదాలు తలెత్తే అవకాశం ఉండదన్నారు. జూన్ 2వ తేదీ నుంచి రాష్ట్రవ్యాప్తంగా భూభారతి చట్టాన్ని పూర్తిస్థాయిలో అమలు చేయనున్నట్టు తెలిపారు. భూభారతి లో అప్పీల్ వ్యవస్థను క్రమబద్ధీకరించినట్లు పేర్కొన్నారు. భూ యజమానులకు భూ మ్యాపులను పట్టాదారు పాస్ బుక్ లో ముద్రించి అందించనున్నట్టు చెప్పారు. ఈ సందర్భంగా భూ పరిమితుల గుర్తింపునకు రాష్ట్ర వ్యాప్తంగా 6 వేల మంది లైసెన్స్ పొందిన సర్వేయర్లను నియమిస్తున్నట్లు తెలిపారు. అలాగే త్వరలో గ్రామ రెవెన్యూ అధికారులను నియమించనున్నట్టు వెల్లడించారు. అర్హులైన పోడు భూముల రైతులకు పట్టాలు, సొంత ఇల్లు లేనివారికి ఇందిరమ్మ ఇళ్లను కేటాయించనున్నట్టు పేర్కొన్నారు. మొదటి విడతగా ప్రతి నియోజకవర్గానికి 3500 ఇళ్లు కేటాయించామని, మిగతా నాలుగు విడతల్లో మరిన్ని ఇళ్లు మంజూరు చేస్తామన్నారు. మంత్రి సీతక్క మాట్లాడుతూ, భూమికి మించిన ఆస్తి మనిషికి లేదన్నారు. అంబేద్కర్ జయంతి రోజున ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూభారతి చట్టం రైతులకు వరంగా నిలుస్తుందన్నారు. నిజమైన భూ యజమానులకు న్యాయం జరిగేలా చట్టం ఉందన్నారు. సీసీఎల్ఏ కమిషనర్ నవీన్ మిట్టల్ మాట్లాడుతూ, రైతుల భూసమస్యల పరిష్కారానికి భూభారతి చట్టం కీలకం అన్నారు. పలు రాష్ట్రాల చట్టాలను అధ్యయనం చేసి, నిపుణుల సలహాలు తీసుకున్న తర్వాతనే ఈ చట్టాన్ని రూపొందించామన్నారు. జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ, కుంటాల మండలాన్ని పైలట్ మండలంగా ఎంపిక చేసి గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించామన్నారు. ఇప్పటికే అనేక దరఖాస్తులు పరిశీలించి పరిష్కరించామని తెలిపారు. ఈ సందర్భంగా పరిష్కరించిన భూదరఖాస్తులకు సంబంధించి పత్రాలను మంత్రులు, అధికారులు పంపిణీ చేశారు. అలాగే కడెం మండలంలోని పునరావాసిత గ్రామాలైన రాంపూర్, మైసంపేట్ వాసులకు యాజమాన్య హక్కు పత్రాలు అందజేశారు. ఈ సదస్సులో ఎమ్మెల్యేలు పవర్ రామారావు పటేల్, వెడ్మా బొజ్జు పటేల్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్లు ఆనంద్ రావు పటేల్, భీమ్ రెడ్డి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ సయ్యద్ అర్జుమంద్ అలీ, అదనపు కలెక్టర్లు పైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, ఆర్డీవోలు రత్న కళ్యాణి, కోమల్ రెడ్డి, తహసీల్దార్లు, మహిళలు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.




## మండిపడ్డ మాల మహానాడు నాయకులు

**మందమర్రి, మే 16 ( ప్రజాజ్యోతి):** మందమర్రి ఎమ్మెల్యే డాక్టర్ వివేక్ వెంకటస్వామి, ఎంపీ గడ్డం వంశీకృష్ణల పట్ల సొంత పార్టీ నాయకులు వివక్ష చూపడం సరికాదని అంబేద్కర్ విగ్రహం వద్ద శుక్రవారం మాల మహానాడు నాయకులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో కాక కుటుంబ సభ్యుల కాంట్రిబ్యూషన్ ఎంతో ఉందని అన్నారు. ఢిల్లీ పార్టీ కార్యాలయం మొదలు పార్టీకి ప్రతిష్టను పెంచేందుకు పేద విద్యార్థులకు విద్య ధనం వంటి అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు గుర్తు చేశారు. పార్లమెంట్ లో ఎంపీ పట్ల జిల్లాలో ఎమ్మెల్యే పట్ల వివక్ష చూపడం హేయమైన ఘటన అంటూ దళితులు అనే కారణంగా దైవ దర్శనానికి ఆహ్వానించకపోవడం కనీసం పేరు లేకుండా చేయడం తీవ్రమైన నేరం అని అన్నారు. ఇప్పటికైనా మంత్రులు, స్థానిక ఎమ్మెల్యేలు సంబంధిత అధికారులు వివేక్ వెంకటస్వామి ఎంపీ వంశీకృష్ణలకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు లేనియెడల ఢిల్లీ వరకు తమ నిరసన కార్యక్రమాలు నిర్వహించాల్సి ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో దాసరి రామన్న, గజ్జెల్లి లక్ష్మణ్, శీలం వెంకటేష్, సోతుకు సుదర్శన్, నాగుల దుర్గయ్య, కోడిపెల్లి రాజయ్యా, వీరా స్వామి, అలుక పున్నం, నిరటీ లింగయ్య, మొగిలన్న, బీమా ఆశ్వయ్య, మల్లయ్యా, వడ్లమల్ల రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.



## నీటి సౌకర్యం కల్పించిన ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి

**మందమర్రి, మే 16 ( ప్రజాజ్యోతి):** మందమర్రి ఎమ్మెల్యే డాక్టర్ వివేక్ వెంకటస్వామి పెద్దపల్లి ఎంపీ వంశీకృష్ణల తమకు నీటి సౌకర్యం కల్పించారని ఆనందం వ్యక్తం చేస్తూ శుక్రవారం తాపీ మేస్త్రి భవన నిర్మాణ సంఘం సభ్యులు కృత్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా భవన నిర్మాణ సంఘం గౌరవ అధ్యక్షుడు బండి సదానంద్ యాదవ్ మాట్లాడుతూ తాపీ భవన నిర్మాణ కార్మిక సంఘం కార్యాలయంలో ఎమ్మెల్యే, ఎంపీ చొరవతో బోర్వెల్ వేసినట్లు తెలిపారు. రెండు నెలల క్రితం భవన నిర్మాణ సంఘ భవనానికి బోర్వెల్ అలాగే ప్రహరీ గోడ మంజూరు చేయించాలని ఎమ్మెల్యేను కోరడంతో స్పందించిన ఎమ్మెల్యే వెంటనే మోటార్ కనెక్షన్ తో బోర్వెల్ వేయించడం ప్రహరి గోడ నిర్మాణానికి నిధులు మంజూరు చేయించడం పట్ల ఆనందం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తిరుమల్ రెడ్డి, రాగిడి రాంరెడ్డి, నాగుల దుర్గయ్య, కోట రాజన్న, మద్దూరి రాయమల్లు, తాపీ సంఘం మేస్త్రీలు దుర్గయ్య, ధర్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# అర్హులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయించాలి



**రామకృష్ణాపూర్, మే16 (ప్రజాజ్యోతి):** అర్హులను గుర్తించి వారికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయించాలని బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు కంభగోని సుదర్శన్ గౌడ్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు రామిడి కుమార్ లు మందమర్రి ఎమ్మార్వో కి వినతి పత్రం అందజేశారు. ఈ జాబితాలో గత బిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో కలెక్టర్, ఆర్ధివో, ఎమ్మార్వో పర్యవేక్షణలో గుర్తించిన అర్హుల పేర్లు కొత్త జాబితాలో లేవని అన్నారు. సొంత ఇండ్లు ఉన్న వారికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయించడం వలన ప్రజలు తీవ్ర అసంతృప్తి వ్యక్త పరుస్తూరని అన్నారు. ఇట్టి విషయంపై తగు విచారణ జరిపి పున: పరిశీలించి అర్హులైన పేద కుటుంబాలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను కేటాయించి తగు న్యాయం చేయలని వినతి పత్రంలో పేర్కొనడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు పోగుల మల్లయ్య, రేవెల్లి ఓదెలు, గడ్డం రాజు,%జ%బిఆర్ఎస్ పార్టీ నాయకులు రామిడి లక్ష్మి కాంత్, చంద్ర కిరణ్, చంద్రమౌళి, వేముల వెంకటేష్, సతీష్, రవీందర్, మనీ, శివ పాల్గొన్నారు.